


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
బుధవారం 08- 01 - 2024

# ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలి

## : జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

అనంతపురం. జనవరి 7 (అనంత ప్రభ)

ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రెవెన్యూ కు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, డిఆర్ఓ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, డిఎం,సివిల్ సప్లైస్, డిఎస్ఓ, డిస్టిక్ రిజిస్ట్రార్,ర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి,జిల్లాలోని తహసిల్దారులు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దారులు, మండల సర్వేయర్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుండి పొందే అర్జీలను నాణ్యత గా పరిష్కరించడంలో వెనుకబడి ఉన్నామన్నారు. వీటిని అధికారులు గమనించి ప్రతి అర్జీని సంపూర్తిగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. మ్యుటేషన్లు, కరెక్షన్లు, ఎఫ్ లైన్ పిటిషన్లు, పట్టాదారు పాస్ పుస్తకాలు, తదితర అంశాలను నిర్దేశిత గడువులోపే పూర్తిచేసేలా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల్లో అర్జీదారులు అందించే దరఖాస్తులపై సమాచారాన్ని పొందేందుకు విధిగా ఒక సిబ్బందిని సచివాలయాల్లో ఉంచి అర్జీదారులకు సమాధానము ఇవ్వాలన్నారు. రెవెన్యూ సదస్సులను పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకుని నిర్వహించాలన్నారు. సదస్సు ప్రారంభంలో ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించి ఉంటే అక్కడికక్కడే వాటిని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలన్నారు. ఈరోజు తాను ఒక రెవెన్యూ సదస్సులో పాల్గొన్నానని, అక్కడ అన్ని రికార్డులను అందుబాటులో ఉంచారని, అలాగే గ్రామానికి చెందిన మ్యాప్ ను కూడా ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించారని తెలిపారు.

అక్కడ తహసిల్దారు తనతో పదిమందికి పొజిషన్ సర్టిఫికెట్లు తనతో పంపిణీ



చేయించారన్నారు. ఆ పొజిషన్ సర్టిఫికెట్లలో రెండవ వైపు ఆ పట్టాకు సంబంధించిన స్కెచ్, లబ్ధిదారుని ఫోటో,ఆమె ఉన్న స్థలంతో పాటు ఆ పక్కన ఉన్న స్థలాన్ని కూడా ఫోటోలో ఉండేలా ముద్రించాలని, అందులో వేలిముద్ర మరియు సంతకం కూడా ఉండేలా చూడాలన్నారు. ఇందుపై వచ్చేవారం నుంచి తనకు నివేదిక అందించాలన్నారు. అలాగే సదస్సుల్లో ఆ గ్రామాల్లో ఎంత పంట సాగు చేశారు, తదితర వివరాలను కూడా సేకరించాల్సి ఉంటుందన్నారు. సిసిఆర్ కార్డ్స్ కూడా ఎన్ని ఉన్నాయి పరిశీలించాలన్నారు. రెవెన్యూ సదస్సులో రీ సర్వేపై వచ్చిన అర్జీలను కూడా ఆన్లైన్ చేయాల్సి ఉంటుందన్నారు.విలేజ్ సర్వేయర్, వీఆర్వో కలిసి ఎప్పటికప్పుడు గ్రీవెన్స్ లను పరిష్కరించాలన్నారు. ఇందుకు సంబంధించి జాయింట్ కలెక్టర్ వారికి లక్ష్యాలను కూడా కేటాయిస్తారన్నారు.వాటి పురోగతిపై తహసిల్దార్లు మానిటర్ చేయాల్సి ఉంటుందన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పై కూడా ప్రభుత్వం ఐ వి ఆర్ ఎస్ ద్వారా లబ్ధిదారులనుంచి అభిప్రాయాన్నితెలుసుకుంటోందని, ఈ అంశాల్లో సిబ్బంది ప్రతి ఒక్కరు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలన్నారు. వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. ఎక్కడ కూడా పెన్షన్ పంపిణీలో అవినీతి అన్నది రాకూడదన్నారు. అలాగే ధాన్యం సేకరణ పై కూడా ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని తీసుకుంటోందని, వారికి ధాన్యపు సేకరణ కోసం అవసరమైన సంచులు అందించాలని,వారికి మద్దతు ధర, అలాగే 48 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా సంబంధిత శాఖతో జాయింట్ కలెక్టర్,సివిల్ సప్లైస్ డిఎం, తదితరులు మాట్లాడి రైతుల ఖాతాలో 48 గంటల్లోపు నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సేవకు సంబంధించిన అర్జీలను కూడా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రీవోక్ సర్టిఫికెట్లు ఎక్కువ శాతం వస్తోందని వీటిని జారీ చేసే సమయంలోనే ఒకటికి రెండు సార్లు పరిశీలించి తప్పులు లేకుండా సర్టిఫికెట్లను జారీ చేయాల్సి ఉంటుందన్నారు. చుక్కల భూములకు సంబంధించి గతంలో చక్కటి చెక్ లిస్టు తయారు చేయడం జరిగిందని, ఆ చెక్ లిస్టు ఆధారంగానే ప్రతి ఒక్కరు అందుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాటి పరిష్కారంలో ఎలాంటి అవినీతికి తావివ్వకూడదని హెచ్చరించారు. ఇంటర్నెట్ సౌకర్యానికి సంబంధించి ఆ ప్రాంతంలో ఏ కంపెనీ సర్వీస్ బాగుంటుందో ఆ కంపెనీ సర్వీస్ పొందేలా వారికే ఆప్షన్ను ఇవ్వాలని సూచించారు. ఈ పాస్ బుక్కులు పొందేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఇది ఒక మంచి సేవ అని ఇందుకు 150 రూపాయలు చెల్లిస్తే ఈ పాస్ బుక్కును చక్కగాముద్రించి ఇవ్వడం జరుగుతుందని ప్రజల్లో తెలియచెప్పాలన్నారు. మ్యుటేషన్ తదితరాల్లో ఆ లబ్ధిదారు యొక్క ఫోన్ నెంబరు, ఆధార్ నెంబర్ ని కూడా చేర్చాల్సి ఉంటుందన్నారు.

## అయ్యా కలెక్టర్ గారు ఒక్కసారి మా మనవిని ఆలకించండి

### : చిందనూరు నాగరాజు

అనంతపురం. జనవరి 7 (అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు బి. యస్. పి. పార్టీ నాయకులు పత్రిక ముఖంగా మాట్లాడుతూ జై భీమ్ పత్రికా ప్రకటన ఈరోజు పత్రిక ప్రకటన ఇవ్వడానికి ముఖ్య కారణం ఏంటంటే గతంలో బెస్త సామాజిక వర్గానికి స్మశాన వాటికకై 50 సెంట్లు భూమిని ప్రభుత్వం కేటాయించింది ఈ విషయం ప్రజలందరికీ తెలిసినదే ఆ సామాజిక వర్గం వాళ్ల స్మశాన వాటికను కంచు వేసి భద్రపరచుకోవడం జరిగింది. అదే స్థలంలో ఎమ్మెల్యే గారి పేరుతో ఒక బోర్డు వెలిసినది. ఈ విషయం ఎమ్మెల్యే గారికి తెలిసి జరిగిందా? తెలియక జరిగిందా? ప్రజలకు గాని మాకు గాని తెలియడం లేదు ఇదే విషయాన్ని ఆర్డీవో గారితో చర్చించాము దీనిపై మేము త్వరలోనే తీసుకుంటామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. గతంలోనే దీనిపై చర్య తీసుకున్నాము. మరి ఇలా ఎందుకు జరిగిందో నాకు తెలియదు. వెంటనే దీని పైన చర్య తీసుకుంటామని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని ఎమ్మార్వో గారి కూడా వాట్సాప్ లో తెలియజేయడం జరిగింది. ఈ విషయంపై అధికారులు త్వరలో చెర్రీ తీసుకోకపోతే మేము ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్తాం. ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఎన్నోసార్లు కలెక్టర్ గారికి కూడా



ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపైన ఇంతవరకు అధికారులు స్పష్టమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు మాకు అర్థం కావట్లేదు. దీన్ని సంపూర్ణ విచారణ జరిపి బాధ్యతులకు న్యాయం చేకూర్చాలని కోరుకుంటూ లేనిపక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఉద్యమ రూపంలో సమాధానం చెబుతుంది. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు

## శింగనమల మరవకొమ్మ వద్ద రవాణా ఆగేలా చర్యలు తీసుకోవాలని

### అధికారులను కోరిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల. జనవరి 7 (అనంత ప్రభ)

శింగనమల మండలం,మరవకొమ్మ వద్ద బస్టాప్ ఏర్పాటు కొరకు అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. నిన్నటి రోజున మండలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ దృష్టికి ప్రజలు బస్టాప్ గురించి ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి, స్వయంగా బస్టాప్ ప్రాంతాన్ని పరిశీలించి బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

అందులో భాగంగా బస్టాప్ ఏర్పాటు కొరకు NH544D జాతీయ రహదారిపై అధికారులు తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కొత్తగా 6 లైన్ల రహదారి ఏర్పాటుతో మరవకొమ్మ వద్ద కాకుండా శ్రీపురం గ్రామం వద్ద బస్సులు నిలుపుతుండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని. ముఖ్యంగా మరవకొమ్మ వద్దకు బస్సులు వెళ్లక పోతే దాదాపు 10 గ్రామాలకు ప్రజా రవాణా చాలా ఇబ్బందిగా ఉంటాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. 2 నెలల నుండి మరవకొమ్మ వద్ద బస్టాప్ కొరకు కూటమి నాయకులు



అధికారులు తో చర్చిస్తున్నారని తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాప్ ఏర్పాటు చేసి ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్) కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలని హైవే అధికారులను కోరారు.

బస్టాప్ ఏర్పాటుకు సంబంధించిన రోడ్డు మ్యాప్,తదితర అంశాల గురించి పై అధికారులతో చర్చించి నివేదిక సమర్పిస్తామని హైవే అధికారులు తెలిపారు. వీలైనంత త్వరగా బస్టాప్ సమస్యను పరిష్కరిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హామీ ఇచ్చారు.

## కోర్టు కేసుల పరిష్కారంలో జవాబుదారీతనం ఉండాలి

అనంతపురం. జనవరి 7 (అనంత ప్రభ)

కోర్టు కేసుల పరిష్కారంలో ఆయా శాఖల అధికారులకు జవాబుదారీతనం ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో కోర్టు కేసులపై ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించి ఆయా శాఖల పరిధిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, కోర్టు కేసుల పరిష్కారంలో ఆయా శాఖల పరిధిలో ఏర్పాటు చేసిన టీమ్ లు ఎంత ముఖ్యమన్నారు. పరిపూర్ణంగా కోర్టు కేసులను పరిష్కారం చేయాలన్నారు. ప్రజలకు ఎక్కడ న్యాయం జరగకపోతే కోర్టుకు వెళ్లడం జరుగుతుందని, అలా జరగరాదని, అధికారుల వద్ద కేసులు పరిష్కారం అవుతాయనే నమ్మకం కలగాలన్నారు. కోర్టు కేసులను చక్కగా డీల్ చేస్తే కార్యాలయంపై నమ్మకం కలుగుతుందని, కేసుల పరిష్కారంలో ప్రతి ఒక్కరూ రూల్ పొజిషన్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. న్యాయం చేయడానికి సమయం లేదని, న్యాయం కలగడం వల్ల వచ్చే



సుఖం, నెమ్మది చాలా బాగుంటుందన్నారు. కోర్టు కేసులలో ఎవరెవరు కంటెంప్ట్ లో ఉంటారో వారికి వివరాలు తెలపాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రతిరోజు రూల్ పొజిషన్ చదవాలని, ప్రతిరోజు గంటసేపు కోర్టు కేసులపై సమయం కేటాయిస్తే, క్రమశిక్షణ చూపిస్తేనే ఆ శాఖలు బాగవతాయన్నారు. ప్రతి కోర్టు కేసుకు ఒక ఈ ఫైల్ జనరేట్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సమాచారం ఉండాలని, ఆయా శాఖల అధికారులు చాలా సీరియస్ గా కోర్టు కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు

## రేణుమాకులపల్లి పాఠ శాలలో తరగతి గదులు ఏర్పాటు చేయాలి

### ఐ.సా, పి.ఎస్.యూ విద్యార్థి సంఘం నాయకులు

ఉరవకొండ. జనవరి 7 (అనంత ప్రభ)

జనవరి 07. ఎమ్ పి పి పాఠశాల లో అదనపు తరగతి గదులను ఏర్పాటు చేయాలని ఇసా,పియస్ యూ విద్యార్థి సంఘాల నేతలు కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు.ఉరవకొండ మండల పరిధిలోని రేణుమాకులపల్లి ఎంపిపి ప్రభుత్వ పాఠశాలలో 1 వ తరగతి నుంచి 8 వ తరగతి వరకు పాఠశాల నిర్వహిస్తుండగా పాఠశాల ప్రాంగణం లో కేవలం 5 తరగతి గదులు మాత్రమే ఉండడం తో విద్యార్థుల కు చెట్ల కింద పాఠాలు చెబుతున్నారు అదే విధంగా పాఠశాల కు సరైన ఆట స్థలం ఏర్పాటు చేయాలి మరియు స్కూల్ కణేకల్ నుండి ఉరవకొండ ప్రధాన రహదారి ఉండటం వల్ల విద్యార్థుల కు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది అందువల్ల స్పీడ్ బ్రేక్ లు ఏర్పాటు చేసి స్కూల్ జూన్ అని బోర్డు పెట్టాలి అని మంగళవారం రేణుమాకులపల్లి గ్రామ రెవిన్యూ సదస్సు



కు వచ్చిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి ఐ.సా విద్యార్థి సంఘం ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ భీమేష్ పి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి భాస్కర్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఐ.సా ఉరవకొండ కార్యదర్శి చరణ్ పి.ఎస్.యూ ఉరవకొండ అధ్యక్షులు సాయి కిరణ్, వంశీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి నీటి పథకం పైపుల లీకేజీ పనులు

పామిడి , జనవరి 7 (అనంత ప్రభ)

పామిడి పట్టణమునందు స్థానిక పోలీస్ కాంప్లెక్స్ ఎదురుగా సత్యసాయి నీటి పథకం పైపులు లీకేజీ కావడంతో నీరు వృధా కావడం జరిగింది. స్థానిక అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించడం జరిగింది. జెసిబి సహాయంతో మట్టిని తొలగించి కొత్త పైపులు వేయడం



జరిగింది..

## కులగరణ సమాచారాన్ని మాకు సచివాలయం ద్వారా ఇవ్వండి



శింగనమల. జనవరి 7 (అనంత ప్రభ)
సింగనమల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్ర జిల్లా కార్యదర్శి చిన్న జలాలపురం ఓబులేసు ఉన్న అన్ని సచివాలయాలలో కులగనన జరుగుతున్న సందర్భంగా అందులో ఎస్సీ కులాలకు సంబంధించిన జాబితాలో తప్పులు పడుతున్నాయి కావున వాటిని మేము సరిచేసి మీ దృష్టికి తీసుకొస్తాము అందులకు కావలసిన కులగరణ సమాచారాన్ని మాకు ఒకసారి సచివాలయం ద్వారా మాకు అందిస్తారని మనవి చేసుకొనుచున్నాము ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పవన్ పాల్గొన్నారు.

## హమాలీ కాలనీలో కాలువపై అక్రమ కట్టడం



ఉరవకొండ. జనవరి 7 (అనంత ప్రభ)
మేజర్ పంచాయతీ తొమ్మిదవ వార్డ్ మెంబర్ చేజాల ప్రభాకర్ ఓ వ్యక్తి హమాలీ కాలనీలో కాల్వ పై అక్రమ కట్టడం నిర్మిస్తున్నారు అంటూ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ వంక కాలువపై అక్రమ కట్టడం కూడదు అన్నారు. కట్టడాన్ని నిరోధించే దిశగా చర్యలు చేపట్టాలని కోరంతూ ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు..



పామిడి, జనవరి 7 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పామిడి మండల తెదేపా నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు క్షేత్రస్థాయిలో సైనికులుగా పనిచేస్తున్నామని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కత్తిమల ప్రభాకర్ చౌదరి, జింకల సంజీవ, కరూర్ శివశంకర్, సుంకప్ప, నల్లబోతుల శీన, నిమ్మకాయల శీను మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గోబ్యాక్ అంటు నిరసన



గుంతకల్లు, జనవరి 7 (అనంత ప్రభ)
గుంతకల్లు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు ఆంధ్రరాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ గోబ్యాక్ అంటు నిరసన తెలపడం జరిగిందిలి

## పరీక్షల పట్ల నిర్భయము ఆత్మవిశ్వాసం అవసరం. బాలచంద్ర స్వామీజీ - విద్యార్థులు సెల్, టీవీలకు దూరంగా ఉండాలి



ఉరవకొండ. జనవరి 7 (అనంత ప్రభ)
పరీక్షల పట్ల నిర్భయం,ఆత్మ విశ్వాసం,ప్రశాంత చిత్తం,లక్ష్య నిర్దేశం, శ్రద్ధ ,పట్టుదలే ధ్యేయంగా విద్యార్థులు దూసుకు వెళ్లాలని బాలచంద్ర స్వామీజీ పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల భయం వీడటానికి, ఆయన దశా దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి బాలచంద్ర స్వామీజీ మాట్లాడుతూ .పరీక్షలంటే భయం ఉండాలి.అప్పుడే చదువుగలుగుతారు..పరీక్ష హాల్ లోపల వెళ్లిన తరువాత నిర్భయంగా పరీక్షలు రాయాలి.చదివినది మరిచిపోవడం జరుగుతుంది గుర్తుంచుకోవడం ఎలా? దానికి సులభమార్గం పాయింట్స్ రూపంలో నోట్స్ తయారుచేసుకోవాలి..వాటిని దృశ్యరూపం లో గుర్తించుకోవచ్చు అలాగే ఫోన్ కు,టీవీ కు,బంధువులకు దూరంగా ఉండండి..అలా ఉంటే డెస్ట్రాక్షన్ కు దూరంగా ఉండవచ్చు.మొదలైన టిప్స్ చెప్పారు.అమ్మాయిల సేఫ్టీ గురించి కూడా వివరించారు..తమ సేఫ్ కోసం ప్రతి ఒక్క అమ్మాయి సేఫ్టీ పిన్,పెన్,లను ఆయుధాలుగా ఉపయోగించాలి.అని తెలియచేసారు ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఫౌండర్ తాటికొండ వెంకట్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి



తాడిపత్రి, జనవరి 7 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా కార్యాలయం ఆవరణంలో మంగళవారం సమాచార హక్కు పరిరక్షణ సంగం అధ్యక్షులు ఏ హెూన్నూరప్ప జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా అధికారి దేవి ని కలిసి చర్చించాలని అపాయింట్మెంట్ తీసుకున్న కలవకుండా వేరే మీటింగ్ ఉందని వెళ్లిపోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మీడియా ద్వారా ఆమె స్పందించి జిల్లాలో ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై తగు చర్యలు చేపట్టాలని, అలాగే సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించే సమాచారం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా డిఎం%డ%హెచ్వో స్పందించకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోటెగంటి నబి రసూల్, కల్చరల్ సెక్రటరీ రషీద్ భాష, ట్రెజరర్ తోట బాలన్న పాల్గొన్నారు.

## ఈనెల 26న జరిగే "శాంతి సద్భావన"యాత్రను జయప్రదం చేద్దాం



అనంతపురం, జనవరి 7 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు హిందూ ధర్మం పరిరక్షణలో భాగంగా బంజారాల ఆధ్యాత్మిక గురువు శ్రీ సంత్ సేవాలాల్ ఆశయాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి చైతన్య పరచడానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ట్రస్ట్ పాటు పడుతోందని వక్తలు ఉద్ఘాటించారు.

అందులో భాగంగా ఈనెల ఇరువైఆరు న జగదంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ శాంతి సద్భావన యాత్రను నిర్వహిస్తున్నట్లు మంగళవారం అనంతపురం నగరంలోని బంజారా భవన్ లో జరిగిన గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతపురం నగరంలోని రెండవ రోడ్డులో గల బంజారా భవన్ నుంచి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమవుతుందని వారు తెలిపారు. టీటీడీ కళ్యాణమండపం, అనంతపురం రైల్వేస్టేషన్, టవర్ క్లాక్, సప్తగిరి సర్కిల్, విద్యుత్ నగర్ మీదుగా ఆదర్శనగర్ కు చేరుకొని అక్కడి మారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాయక్ నగర్ లోని మారెమ్మ ఆలయంలో అన్న వితరణతో కార్యక్రమంతో ముగుస్తుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమానికి అనంతపురం ఉమ్మడి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని బంజారాలు, హిందూ ధర్మ పరిరక్షకులు, భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సద్భావన యాత్ర అమాంతం హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ బంజారాల సంస్కృతి సాంప్రదాయ పద్ధతల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతుందని వివరించారు. బంజారాలు సాధ్యమైనంత వరకు తమ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా చేసే తమ సంప్రదాయపు వస్త్రధారణలో పాల్గొనాలని విన్నవించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న గిరిజన వసతి గృహాల్లో చదువుకుంటున్న బంజారా సామాజిక విద్యార్థులు ఈ శాంతి సద్భావన యాత్రలో పాల్గొనే విధంగా చొరవ తీసుకోవాలని సంబంధిత గిరిజన సంక్షేమ అధికారులను ఈ సందర్భంగా కోరారు. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులను కలిసి ఆహ్వాన పత్రికలు కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా హిందూ ధర్మ పరిరక్షణ సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు ప్రజా ప్రతినిధులు పాల్గొని శాంతి సద్భావన యాత్రకు మద్దతు తెలిపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి బాల నాయక్, సేవాలాల్ మాలధరణ నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నాయక్, ఏఐబిఎస్ఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలాజీ నాయక్, బాబు నాయక్,

రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగా నాయక్, అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు రామాంజనేయులు నాయక్, మహిళా విభాగం కార్యదర్శి శివమ్మబాయి, విజయ బాయ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తేజ ప్రసాద్ సేవలు వెలకట్టలేనిది



అనంతపురం. జనవరి 7 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు అనంతపురం ప్రెస్ క్లబ్ నందు
సీనియర్ జర్నలిస్టు తేజ ప్రసాద్ ముప్పై సంవత్సరాలుగా అనంతపురం జర్నలిస్టు చరిత్రలో ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివి జర్నలిస్టులందరికీ అప్పుడిగా ఉన్నారని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అన్నారు తేజ ప్రసాద్ తో తనకు ముప్పై ఏళ్ల అనుబంధం ఉందని ఎప్పుడు జిల్లా అభివృద్ధి కోసం తపించే వారని మంచి వార్తలు ఇస్తూ సమాజానికి ఉపయోగపడాలని భావించే వ్యక్తి అని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ నందినేని దేవప్రసాద్ మృతదేహం వద్ద నివాలులర్పిస్తున్న మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ యూనియన్ ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆజాద్, భాస్కర్ రెడ్డి, మారుతి, జిల్లా కార్యదర్శి విజయరాజు,త్యాగరాజు పులి వీరశేఖర్ రెడ్డి జానీ, రఘు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు

## హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ ఉరుసు సందర్భంగా విందు ఏర్పాటు..



గుత్తి, జనవరి 7 (అనంత ప్రభ)
గుత్తి పట్టణము నందు హజరత్ ఖాజా గరిబన్ నవాజ్ (అజ్మీర్) వారి 813 వ ఉరుసు సందర్భంగా గుత్తి పట్టణం జామియా మసీదు కటిక బజార్ నందు ముస్లిం సోదరులు అందరూ కలిసి ప్రత్యేక విందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కి జామియా మసీదు జమాత్ వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం గారి తనయుడు యంగ్ డేర్ అండ్ డాషింగ్ లీడర్ గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు జయరాం గారి సోదరుడు గుమ్మనూరు నారాయణ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ మరియు గుమ్మనూరు నారాయణ ముస్లిం సోదరులకు స్వయంగా భోజనాలు వడ్డించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ, మండల ముస్లిం మైనారిటీ సోదరులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## అనంత నగరంలో డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్



అనంతపురం, జనవరి 7 (అనంత ప్రభ)
అనంతపురం ఈనెల తొమ్మిదిన హిందూపురం తెలుగుదేశం యమ్. యల్. ఏ. నందమూరి బాలకృష్ణ నటించిన డాకు ప్రీ రిలీజ్ ను కట్టు దిట్టలు పరిశీలించిన గంగారాం మరియు గౌస్ మొద్దీన్ గ్లోబల్ లయన్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను జనవరి 9వ తారీఖున అనంతపురం నగరంలో నిర్వహిస్తున్నారు.నగర పరిధిలోని శ్రీనగర్ కాలనీలో అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో డాకు మహారాజ్ ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జగదీష్ ఐఏఎస్, చిత్ర యూనిట్, నియోజకవర్గ టిడిపి నాయకుడు గంగారామ్, ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్, నందమూరి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు గౌస్ మొద్దీన్







## డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..



అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.

**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

AP 4PG 08 12 2025 WEDNESDAY qxp_Layout 1 07-01-2025 09:39 PM Page 3



# దబిడి దబిడి పాటకు ఊర్వశి రౌటేల రెమ్యునరేషన్.. మాస్ సాంగ్ కి ఎన్ని కోట్లంటే?





రెండున్నర గంటల పాటు ప్రేక్షకుడిని థియేటర్‌లో కూర్చోబెట్టడం అంత తేలిక కాదు. ఇందుకోసం దర్శక నిర్మాతలు ఎంతో శ్రమిస్తుంటారు. బిగ్ స్క్రీన్స్‌పై ఆడియన్స్‌ని అలరించడానికి సినిమాలో చాలా అంశాలు కీలకపాత్ర పోషిస్తాయి. హీరో ఎలివేషన్స్, ఫైట్స్, డ్రామా, ఎమోషన్, అలాగే పాటలు తదితర అంశాలు ముఖ్యమైనవి. వీటిలో దేనికదే కీలకం.. కాకపోతే పాటలు అయితే మరింత కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పాటల్లో ఐటెం సాంగ్స్ .. వాటికి ఉండే క్రేజ్ కూడా వేరే లెవెల్ అని చెప్పడంలో సందేహం లేదు.

ఒకప్పుడు ఐటెం సాంగ్స్ ట్రెండ్ ఒకలా ఉండేది ఇపుడు మాత్రం కొత్తగా మారిపోయాయి. ఐటెం సాంగ్స్‌కి ఒకపుడు తెలుగు సినిమా చూసుకున్నా.. హిందీ సినిమా తీసుకున్నా ఈ పాటల్లో యాక్ట్ చేయడానికి కొందరు ఆర్టిస్టులు ప్రత్యేకంగా ఉండేవారు. వారిని చూడటానికి కుర్రకారు థియేటర్లకు పోటెత్తేవారు. మన దగ్గర చూసుకుంటే జయమాలిని, జ్యోతిలక్ష్మి, సిల్కి స్మిత వంటి వారు ఐటెం సాంగ్స్‌తోనే హీరోయిన్లను మించిన స్టార్ డమ్ సంపాదించుకున్నారు.

అయితే కాలక్రమేణా ఈ ట్రెండ్ నెమ్మదిగా మారుతూ వచ్చింది. కొత్త కొత్త హాట్ భామలు ఒకరు తర్వాత ఒకరు వచ్చి ఐటెం సాంగ్స్‌కి మరింత హాట్ నెస్ పెంచారు. ఈ తర్వాత ఇండియన్ అమ్మాయిల్లోని ఐటమ్ గర్ల్స్‌ని పక్కన పెట్టి విదేశాల నుంచి కూడా దింపిన ఉదంతాలు ఉన్నాయి. ఇప్పుడు దీనికి కూడా బ్రేక్ ఇచ్చి స్టార్ హీరోయిన్స్‌ని ఐటమ్ భామలుగా మార్చేసి కొత్త ట్రెండ్ స్టార్ట్ చేస్తే అది పెద్ద హిట్ అయ్యింది. టాలీవుడ్‌లో సమంత, తమన్నా, పూజా హెగ్డే, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ హీరోయిన్లు ఐటెం గర్ల్స్‌గా సక్సెస్ అయ్యారు.

తాజాగా పుష్ప 2లో యంగ్ బ్యూటీ శ్రీలీల కిస్సిక్ అంటూ అందాలను ఆరబోసి నేషనల్ వైడ్ పాపులారిటీ సంపాదించుకుంది. ఇక రీసెంట్‌గానే నితిన్ సినిమాలో కేతిక శర్మ కూడా ఐటెం గర్ల్‌గా అవతారమెత్తింది. పెద్దగా కష్టపడకుండానే పేరుతో పాటు కళ్లు చెదిరే పారితోషికం వస్తుండటంతో చాలా మంది ముద్దుగుమ్మలు ఐటెం సాంగ్స్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు.

ఇకపోతే ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ – బాబీ కాంబినేషన్‌లో వస్తున్న డాకు మహారాజ్ సినిమాలో బాలీవుడ్ సెక్సీ బాంబ్ ఊర్వశి రౌటేలా ఐటెం సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. దబిడి దిబిడి అంటూ సాగే ఈ సాంగ్‌లో ఆమె నడుము, పిరుదు భాగాలను టచ్ చేస్తూ బాలయ్య వేసిన స్టెప్స్‌పై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. అయినప్పటికీ ఈ సాంగ్‌కు మాస్ జనాల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.

ఈ పాట కోసం ఊర్వశి తీసుకున్న పారితోషికం చర్చనీయాంశమైంది. దబిడి దిబిడి పాటలో నర్తించినందుకు గాను ఆమె అక్షరాల రూ. కోటి పారితోషికం అందుకున్నట్లుగా ఫిలింనగర్‌లో గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. ఇందులో ఎంత వరకు నిజముందో తెలియదు కానీ ఈ న్యూస్ మాత్రం సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఈమెకే ఇంత ఇస్తే హీరోయిన్లుగా చేసిన ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్‌లకు మేకర్స్ ఎంత ఇచ్చారోనంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# గేమ్ ఛేంజర్‌కు రికార్డు బిజినెస్.. రాంచరణ్ మూవీకి ఎన్ని కోట్లు వస్తే లాభాల్లోకి అంటే?



ఆర్ఆర్ఆర్ మూవీ తర్వాత గ్లోబల్ స్టార్ రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్‌కు ముస్తాబైంది. తమిళ సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా జనవరి 10వ తేదీన రికార్డు స్థాయిలో రిలీజ్ కానున్నది. కియారా అద్వానీ, అంజలి, శ్రీకాంత్, ఎస్‌జే సూర్య తదితరులు నటించిన ఈ సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందింది. ఈ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఈ మూవీ బడ్జెట్ ఎంత? ప్రీ రిలీజ్ బిజినెస్ ఎంత? అనే వివరాల్లోకి వెళితే..

రాంచరణ్ ద్విపాత్రాభినయంతో నటిస్తున్న ఈ చిత్రంలో భారీ తారాగాణంతోపాటు ఇండియాలోనే టాప్ టెక్నిషియన్స్ భాగమయ్యారు. ఈ సినిమాలోని 5 పాటలకు సుమారుగా 75 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. అంతేకాకుండా ఐమ్యాక్స్ వెర్షన్‌లో ఈ మూవీని రిలీజ్ చేస్తున్నారు. వీఎఫ్‌ఎక్స్, సౌండ్ డిజైన్ కోసం లెక్కకు మించిన వ్యయం జరిగింది. ఆర్టిస్టుల రెమ్యునరేషన్లు, సాంకేతిక నిపుణుల పారితోషికంతో కలిపి భారీగా ఖర్చు జరిగింది. ట్రేడ్ వర్గాల రిపోర్టు ప్రకారం ఈ సినిమా బడ్జెట్ సుమారుగా 450 కోట్ల రూపాయల నుంచి 500 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని సమాచారం.

గేమ్ ఛేంజర్ సినిమాలోని పాటలు ప్రేక్షకుల్లోను, అభిమానుల్లోను మంచి ఊపు తీసుకు రావడంతో ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా భారీగా జరిగింది. గ్లోబల్ స్టార్ కెరీర్‌లో రికార్డు స్థాయిలో బిజినెస్ జరిగింది. నైజాంలో రాంచరణ్ కెరీర్‌లోనే హయ్యెస్ట్ అంటే.. ఆర్ఆర్ఆర్ తర్వాత అత్యధికంగా బిజినెస్ జరిగింది అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. నైజాంలో 43 కోట్ల రూపాయల మేర బిజినెస్ వ్యాల్యూ కట్టారని తెలిసింది.

ఇక సీడెడ్, ఆంధ్రా ప్రాంతాల్లో కూడా భారీగానే బిజినెస్ జరిగింది. ఆంధ్రాలో ప్రీ రిలీజ్ బిజినెస్ 75 కోట్ల రూపాయలు, సీడెడ్‌లో 25 కోట్ల రూపాయల మేర బిజినెస్ జరిగినట్టు సమాచారం. ఆంధ్రాలోనే ఈ సినిమా 100 కోట్ల మేర బిజినెస్ చేసుకొన్నది. ఇక నైజాంతో కలిపి ఈ మూవీ 145 కోట్ల రూపాయల మేర తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ చేసుకొన్నది.

అలాగే, గేమ్ ఛేంజర్ సినిమా బ్రేక్ ఈవెన్ వివరాల్లోకి వెళితే.. ఈ సినిమా లాభాల్లోకి ప్రవేశించాలంటే.. కనీసం 150 కోట్ల రూపాయల షేర్, 300 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లను సాధించాలి అని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అయితే రిలీజ్ తర్వాత హిట్ టాక్ వస్తే.. ఈ సినిమా భారీ లాభాలను సాధిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.

ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com